W W W.EPAPER.MAHADAILY.COM
22-5-2025
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు

03

ఆడపిల్ల పుడితే భారం కాదు ఇంటికి మణిహారం అని, అమ్మాయితో ఇంటికి మహలక్ష్మి వచ్చిందని భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో అనుషా కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త అందంగా ఇంటిని ఆలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.



# ఖరీఫ్‌కు అన్నదాత సిద్ధం

- ముందుగానే నైరుతి పలకరింపు
- ప్రారంభమైన పొలం పనులు
- విత్తనాల కోసం అన్నదాత పరుగులు
- నకిలీ విత్తనాలపై అధికారుల నిఘా
- ఉమ్మడి జిల్లాలో 13లక్షల ఎకరాల సాగు లక్ష్యం

10

ఖమ్మం, మహా

వానల నడకను కాస్త ముందే తెలుసుకున్న ఖమ్మం రైతన్న జూన్‌కు ముందే పొలాలపైకి అడుగుపెడుతున్నాడు. ఆకాశం మబ్బుకూ డినదీ కాదు, కానీ రైతు మనసులో పచ్చటి ఆశల మబ్బులు నిండిపోతున్నాయి. సాధారణంగా జూన్ మొదటి వారంలో కేరళ తీరాన్ని తాకే నైరుతి రుతుపవనాలు ఈసారి మే చివరికి తాకనున్నట్టు వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతుల హడావుడి మొదలైంది.

# ఖాళీ పర్మిట్‌లతో కలప రవాణా



04

- అధికారుల అండదండలతో నిర్వాకం...
- నెలల తరబడి సాగుతున్న అక్రమ వ్యాపారం
- బట్టబయలు చేసిన యువత



02

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోని మినీ గాంధీ భవన్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్ నివాసం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన నాయకులు, ఆ తరువాత రాజీవ్ చౌక్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



మహా పత్రిక
ANN తెలుగు

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**కూసుమంచి, మే 21,మహా:** స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోని మినీ గాంధీ భవన్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్ నివాసం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన నాయకులు, ఆ తరువాత రాజీవ్ చౌక్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎండీ. హాఫీజుద్దిన్ మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ రంగాన్ని తొలిసారి పరిచయం చేసి దేశాన్ని 21 వ శతాబ్దం లోకి పరుగులు పెట్టించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందన్నారు. నవోదయ విద్యాలయంను స్థాపించి సామాన్య పేదలకు కార్పోరేట్ రెసిడెన్షియల్ విద్యను అందించిన ఘనత రాజీవ్ గాంధీదేనన్నారు. ఆయన సేవలు దేశానికి మేలు చేశాయని, అనేక సంస్కరణలు చేసిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశానికే అంకితమైన రాజీవ్ గాంధీ సేవలను అందరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య,టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, కూసుమంచి మాజీ ఎంపీటీసీ, మాదాసు ఉపేందర్, కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్న మోహన్, మండల నాయకులు మంకేనా శ్రీనివాస్, యడవల్లి రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి బెల్లంకొండ శరత్, బానోత్ పీర్యానాయక్, గుండా దామోదర్ రెడ్డి, బొల్లికొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకన్న, రేలా ప్రదీప్ రెడ్డి, యడవల్లి ముత్తయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బెల్లంకొండ కిరణ్, భూపాల్ రెడ్డి, చెన్న వెంకటరమణ, షేక్ నాగుల్ మీరా, కందుల వెంకన్న, సంగయ్య, బీష్మాచారి, లింగారెడ్డి, పవన్ రెడ్డి, సైదా, నరేష్,రామారావు,సురేందర్ రెడ్డి,సెట్రామ్ నాయక్, బొంగనాయక్, రవి నాయక్, మాధవరెడ్డి, కాంతారావు, రాంబాబు, నాగయ్య, పాపారావు, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







## ఘనంగా రాజీవ్ వర్ధంతి

**కామేపల్లి, మహా:** మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ, అతి చిన్న వయస్సు లో భారతదేశ ప్రధానమంత్రి పదవి అధిష్టించిన రాజీవ్ గాంధీ దేశ ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయరని అన్నారు,దేశ భవిష్యత్తుకు రాజీవ్ గాంధీ నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అయ్యాయి ఆయన దృష్టిలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఆర్థిక వ్యవస్థ సరళీకృతం పరిశ్రమలకు రాయితీలు పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం అధిక సమానతలు మార్పు కై విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు తెలిపారు,ఆయన యువతరంలో శక్తివంతమైన మార్పులు ప్రణాళికలు వ్యూహకర్తగా ఉండి కంప్యూటర్ యుగానికి నాంది పలగడంలో ఇప్పుడు దేశం పురోగతి దశలో పయనిస్తుంది తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజలనరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు రడబోతు గోపిరెడ్డి, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## నిరుపేదకు అంత్యక్రియలు చేసిన హెల్ప్ యూత్

**దమ్మపేట ,మే 21మహా :** కరోనా కాలం నుండి ఇప్పటి వరకు ఎఃదరో అభాగ్యులకు అంత్యక్రియలు నిర్వహించి పలువురి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న "హెల్ప్ యూత్ " మరొకసారి తన మానవత్వాన్ని నిరూపించుకుంది. దమ్మపేట మండలం ,మల్కారం గ్రామానికి చెందిన బత్తుల కుమారి అనారోగ్యంతో ,ఆంధ్రా లోని చింతలపూడి ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం మృతి చెందింది. నిరుపేద కుటుంబం కావడంతో అక్కడినుండి దమ్మపేట కు దాదాపుగా 25కి.మీ.దూరం మృత దేహాన్ని తరలించలేక అవస్థలు పడుతున్నట్టు "హెల్ప్ అంబులెన్స్ " యజమాని షేక్ అజీమ్ కు సమాచారం అందించారు. తన స్వంత ఖర్చుల తో అంబులెన్స్ తీసుకువెళ్ళి మృత దేహాన్ని దమ్మపేట కు



చేర్చారు. మృతురాలికి నివాసం లేకపోవడంతో మార్కెట్ యార్డు బజార్ లో ఉన్న పల్లె దవాఖాన ముందరకు చేర్చారు. ఎంతకీ మృత దేహాన్ని అంబులెన్స్ నుండి క్రింద కు తీసుకోకపోవడంతో అంబులెన్స్ యజమాని కి అనుమానం వచ్చి విషయం ఏమిటో ఆరా తీశాడు. అంత్యక్రియలు చేయడానికి ఆర్థిక స్థోమత లేదనే విషయాన్ని బంధువుల ద్వారా తెలుసుకొని ,వెంటనే తన



యూత్ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే స్మశాన వాటిక దగ్గరకు తీసుకు వెళ్ళి " హెల్ప్ యూత్ " సభ్యులు పాలడుగుల అబ్బులు ,రొయ్యల కుమార్ ,షేక్ జాన్ పాషా ,తదితరుల సహకారం తో అంత్యక్రియలు చేశారు. అంతేగాక 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు అభినందించారు.

## భూ సర్వే ద్వారా సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**ఎర్రుపాలెం, మహా:** భూ సర్వే ద్వారా సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామాన్ని భూసర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేసి, భూ సర్వే ప్రక్రియపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ బోనకల్, నేలకొండపల్లి మండలాల్లో భూ భారతి చట్టం – 2025 ను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, రెండు మండలాల్లోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించామన్నారు. భూ సమస్యల్లో సర్వే, యాజమాన్యం, వివాదాల పరిష్కారం ఉంటాయని అన్నారు.



# జీళ్ళచెరువులో ఘనంగా మా ఇంటి మణిదీపం

## ఆడబిడ్డ తల్లిదండ్రులను సన్మానించిన అధికారులు..

**కూసుమంచి, మే 21, మహా:** మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో కాసాని చిన్న నివాసంలో ఘనంగా మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆడబిడ్డ పుట్టిన ప్రతి ఇంటిలో మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఆ ఇంట్లో పండుగ చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మమ్మిలిఖాన్ ఆదేశానుసారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మా ఇంటి మణిదీపం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కాసాని సౌజన్య–కమల్ కుమార్ దంపతులకు రెండవ ఆడపిల్ల జన్మించడం వలన వారిదంపతులను,వారి కుటుంబ సభ్యులను జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.



ఈ కార్యక్రమానికి కూసుమంచి మండలం ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రమాదేవి, సువర్చల, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, అంగన్ వాడీ టీచర్స్, ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు, గ్రామంలో ఉన్న పెద్దలు హాజరయ్యారు.







## పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు

**ఖమ్మం - మహా:** మే 22 నుండి 29 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 38 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ –2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు.



## వైరాలో రాజీవ్ గాంధీ వర్ధంతి

**వైరా, మహా:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆధునీకరణకు నాంది పలికారని, కంప్యూటర్లు, టెలికం రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. ఓటుహక్కు వయస్సు 21 నుంచి 18కి తగ్గించి యువతకు హక్కులు కల్పించిన నాయకుడిగా గుర్తించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, కట్ల రంగారావు, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి సురేష్ అర్థిక సాయం

**కూసుమంచి, మే 21, మాహా:** కూసుమంచి మండల కేంద్రంలో ఇటీవల అకాల మరణం చెందిన నలగాటి అక్కమ్మ భర్త ఆగయ్య కుటుంబానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ 50కేజీల బియ్యంతో పాటు కొంత ఆర్థిక సహాయం అందించారు. వికలాంగుడు ఆగయ్య అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న భూక్యా సురేష్ స్థానిక మండల నాయకులతో కలిసి బియ్యంతో పాటు అర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ. హాఫీజుద్దిన్ మాట్లాడుతూ ఆపద అనే పదం చెవిలో పడేలోపే, నేను ఉన్నాను అని తనవంతు సహాయం చేయడానికి ముందు ఉండే మంచి మనిషి మన భూక్య సురేష్ నాయక్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, బెల్లంకొండ వెంకన్న, బారి వీరభద్రం, షేక్ నాగుల మీరా, పెంద్ర ఆంజయ్య, వసుకుల రామారావు, దామళ్ల పాపారావు, కాంగ్రెస్ యువజన విభాగం బెల్లంకొండ సాయి కిరణ్, మొహమ్మద్ రఫీ, వడిత్య సైదా నాయక్, కొమ్ము సుధాకర్, నలగాటి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు

**వైరా, మహా:** ఆడపిల్ల పుడితే భారం కాదు ఇంటికి మణిహారం అని, అమ్మాయితో ఇంటికి మహలక్ష్మి వచ్చిందని భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో అనుషా కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త అందంగా ఇంటిని ఆలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. గుత్తా అనుషా వెంకటరామారావు దంపతులకు 10మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మ, తాతయ్య, బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.



## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు

**మణుగూరు, మహా:** మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్‌లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినకి నవీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, మహిళా, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన మల్లు నందిని

**బోనకల్ , మహా:** బోనకల్ మండలం జానకిపురం గ్రామం మాజీ ఎంపీటీసీ కార్లకుంట ముత్తయ్యను పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు వారి కుటుంబాన్ని ఆధ్యాయంగా పలకరించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు . పీసీసీ అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ బాబు . ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు . జడ్పిటిసి సుధీర్ బాబు మరియు జానకిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆళ్ల లాయర్ బాబు , యువజన నాయకుడు ఉమ్మినేని రమేష్. జానకిపురం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పెద్దలు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారమే ఎజెండా

## నాయి బ్రాహ్మణ సంఘ నూతన అధ్యక్షుడు కుదురుపాక





వైరా మహా : తన సామాజిక వర్గానికి అనునిత్యం అందుబాటులో ఉంటూ,సమస్యల పరిష్కారమే ఏజెండాగా ముందుకు సాగదు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని వైరా మున్సిపాలిటీ నాయి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడు కుదురుపాక వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం వైరాలోని నాయి బ్రాహ్మణ సంఘానికి సంబంధించిన కమిటీ హాల్ లో మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణుల తో ఆ సంఘ జిల్లా కన్వీనర్ నంద్యాల నరసింహారావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.ఆ సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించుకుని ఆ సంఘ జిల్లా నాయకులు రావులపాటి శ్రీనివాసరావు, ఖమ్మం పట్టణ అధ్యక్షుడు ఎలమందల జగదీష్, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైరా మున్సిపాలిటీ నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా కుదురుపాక వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా గజ్జల రామకృష్ణ,కార్యదర్శిగా గజ్జల నరసింహారావు,జాయింట్ సెక్రెటరీగా రాచమళ్ళ శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శిగా కుదురుపాక వెంకన్న, రాచమల్ల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారుడిగా దేవరకొండ కృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా కుదురుపాక కోటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కుదురుపాక నాగరాజు, మంచికంట వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా నంద్యాల వెంకటనారాయణ, గజ్జల గోపాలకృష్ణ,చిన్న ముత్తెవి ప్రసాద్, దార అర్లప్పను ఎన్నుకున్నారు. అనంతరం ఆ సంఘ నూతన అధ్యక్షుడు కుదురుపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు న్యాయపరమైన ప్రతి సమస్యలో అండగా నిలబడతానని,సామాజిక వర్గ ప్రజలపై జరుగుతున్న దాడులను సంఘటితంగా ఎదుర్కొంటామని ఆయన తెలియజేశారు.

# పర్వదినాలను ప్రశాంతంగా జరుపుకోండి



ఖమ్మం, మహా: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లాలో బక్రీద్, హనుమాన్ జయంతి పండుగను సోదర భావంతో జరుపుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పురస్కారించుకొని ఎలాంటి శాంతిభద్రతల తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి ఖమ్మం టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఖమ్మం టూ టౌన్ ,ఖానాపురం హవేలీ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో కూడా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# 108 అంబులెన్స్‌లో ప్రసవం



మధిర, మహా: పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళా 108 అంబులెన్స్ లో ప్రసవించిన ఘటన మధిర మండలంలో జరిగింది. మధిర మండలం మహాదేవాపురం గ్రామానికి చెందిన పి.స్రవంతి (23) బుధవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో హుటాహుటిన మధిర ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకురావడం జరిగింది.అక్కడ ఆమెను పరీక్షించిన డాక్టర్ ఖమ్మం వెళ్లాలి అని 108 కి కాల్ చేసి ఖమ్మం కి పంపించారు. 108 లో ఖమ్మం వెళు ్తుండగా బోనకల్ దగ్గరలో నొప్పులు ఎక్కవ కావడంతో అంబులెన్స్ సిబ్బంది అంబులెన్స్ పక్కన పెట్టి 108 రామయ్య పైలట్ మణికుమార్ ఆశ వర్కర్ సహాయంతో డెలివరీ చేయగా స్రవంతి ఆడపిల్లకు జన్మనిచ్చింది .తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు ప్రసవం అనంతరం స్రవంతిని మధిర ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. గర్భిణీకి సుఖప్రసవం చేసిన 108 అంబులెన్స్ సిబ్బంది రామయ్య పైలట్ మణికుమార్ ని స్రవంతి కుటుంబ సభ్యులు అభినందించారు.



# సమ్మక్క సారక్క గద్దెల ప్రతిష్ట

కామేపల్లి, మహా: మండల పరిధిలోని కెప్టెన్ బంజర గ్రామంలో బుధవారం ఆదివాసి ఆరాధ్య దైవం సమ్మక్క సారలమ్మ (వానదేవతల ) గద్దెల పై ప్రతిష్టం భన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, గద్దెలపై స్తంభాలు స్థాపన నిర్వహించి ఆదివాసి సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు,వనదేవతకు సాంప్రదాయ బద్ధంగా తొలిరోజు సమీపంలోని వనంలోకి ప్రవేశించి ఎదురు చెట్టును గద్దెలపై తీసుకొచ్చారు, అనంతరం దేవతలను పూజించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటేశం బక్కమ్మ, గలిగరమాదం కాంతమ్మ, ఈసం రామ్మూర్తి లక్ష్మి, ఈసం రంగారావు లక్ష్మి, పూజార్లు రాజు శివశక్తుల ప్రధాన పూజారి నాగిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు



# పల్లెవాడాలో జీలుగు విత్తనాల పంపిణీ

సత్తుపల్లి,మహా: సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పల్లెవాడా ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పల్లెవాడా చైర్మన్ గడ్డం అంజిరెడ్డి, కాంగ్రెస్ నేతలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులు నర్సరీలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన పరిశీలించారు సులానగర్ గ్రామంలో ఉపాధి హామీ పని రైతు చింత రాములు ఫారం పాండ్ పనిని పరిశీలించారు. ఉపాధి కూలీలతో వేతనం సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో ఉపాధి శ్రామికులకు పనిముట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు సులానగర్, లచ్చగూడెం, కిష్టారం, కుప్పురాయి, పెట్రాంచలకం, ముత్యాలపాడు క్రాస్ రోడ్ గ్రామపంచాయతీలలో ఏర్పాటుచేసిన పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు ఖాళీగా ఉన్న బ్యాగులను వెంటనే మొలకెత్తి విత్తనాలను నాటాలని సూచించారు. కోయగూడెం గ్రామపంచాయతీ లో మునగ తోటను పరిశీలించి రైతు పకీర సాగు గురించి అడిగి తెలుసుకున్నారు అధిక దిగుబడి రావాలంటే వాడవలసిన మందులు గురించి తగు సూచనలు చేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో బోరుబావి ఉన్న




ప్రతి రైతు కచ్చితంగా ఫారం పాండు నిర్మాణాలను ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు కూలీలకు వేతన రేటు ప్రతిరోజు 37 రూపాయలు తగ్గకుండా పనిచేపించాలని సిబ్బందిని ఆదేశించారు. పనిచేస్తున్న ప్రతి ఉపాధి శ్రామికుడు తప్పకుండా ఉపాధి సిబ్బందికి కొత్త స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, కార్యదర్శులు పవిత్ర, కవిత, కృష్ణ, చైతన్య,



సంజీవ్, టి ఏ ఈశ్వరి, సత్యనారాయణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు

# దేశాపురోగతికి పునాది వేసిన రాజీవ్ గాంధీ

**కారేపల్లి, మహా:** భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగంలో పురోగతికి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ పునాది వేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల అన్నారు. బుధవారం కారేపల్లిలో రాజీవ్ గాంధీ 34వ



వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ దేశపురోగాభివృద్ధికి కంప్యూటర్ టెక్నాలజీని అవసరాన్ని గుర్తించిన రాజీవ్ గాంధీ ఆదిశగా ఆలోచన చేసి ఫలితంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కారేపల్లి మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, కారేపల్లి గ్రామ అధ్యక్షులు పోలగాని శ్రీనివాస్, నాయకులు గుగులోత్ భీముడు, అడ్డగోడ ఐలయ్య, ఎండి హనీఫ్, ధరావత్ వినోద్ నాయక్, ఈసాల ఛాయాదేవి, బానోత్ రూప్లానాయక్, షఫీ, గుగులోత్ హర్ష నాయక్, తాడ్వాయి రాములు, బండారి రాములు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు

**సత్తుపల్లి, మహా:** భారతదేశానికి దిశానిర్దేశం చేసిన మహానాయకుడు, దేశానికి ఆధునీకరణ రూపకర్తగా గుర్తింపు పొందిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా, సత్తుపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్‌లో



ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "రాజీవ్ గాంధీ భారతదేశానికి టెక్నాలజీ మార్గం చూపిన ద్రష్టా. సమాచార యుగాన్ని తెచ్చిన నేత. యువతకు ఓటు హక్కును 18 ఏళ్లకే అందించిన ఘనత ఆయనదే" అని కొనియాడారు.

# బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే కేసులు

**కారేపల్లి, మహా:** గ్రామాల్లో బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేస్తామని కారేపల్లి ఎంపీడీవో జీ.సురేందర్, కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయామణిలు హెచ్చరించారు. బుధవారం కారేపల్లి మండలం ఈట్యాతండాలో కిషోర బాలికల గృహాలను అధికారులు సందర్శించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. యుక్త వయస్సు వచ్చిన తర్వాతే బాలికలు వివాహాలు చేయాలని, అలా చేస్తేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. పెండ్లీడు రాక ముందు వివాహాలు చేయటం ద్వారా బాలికలు శరీరకంగా, మానసికంగా ఇబ్బందు పడతారని వారు గర్భం దాల్చితే అనేక రుగ్మతలు కల్లుతాయని వివరించారు. పెండ్లి చేసిన ఇరుపక్షాల పెద్దలతో పాటు వరుడుపై కూడా కేసు పెట్టటం జరుగుతుందన్నారు. యువతి యువకులు 24న వైరాలో జరిగే మెగా జాబ్ మేళాను వినియోగించుకోవాలనికోరారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.రమణ, కార్యదర్శి వెంకట్‌సింగ్, అంగన్‌వాడీ టీచర్లు బీ.నగ్మా, బీ.శారద, వీ.బిందు తదితరులు పాల్గొన్నారు. ఆడ బిడ్డ తల్లిదండ్రుల సన్మానం మా ఇంటి మణిదీపంలో భాగంగా ఈట్యాతండాలో గుగులోత్ మోహన్ సుజాత దంపతులకు ఆడ బిడ్డ జన్మించటంతో బుధవారం అధికారులు తల్లిదండ్రులను సన్మానించి ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.



# పామ్ ఆయిల్ సాగుపై రైతులకు అవగాహన




**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం చింతోని చెల్క గ్రామంలో ఉద్యాన వన శాఖ వ్యవసాయ శాఖ, ఆధ్వర్యంలో గోద్రెజ్ ఆగ్రోవేట్ కంపెనీవారు పామాయిల్ సాగు అవగాహన కల్పించారు. పామ్ ఆయిల్ మొక్కలు ఎగరానికి 50 ముక్కలు వేసుకోవాలి. సాగుచేసిన రైతులకు డ్రిప్ ఎస్సీ ఎస్టీ రైతులకు 100% బీసీ రైతులకు 90%, ఓసి రైతులకు 80% సబ్సిడీ ఇవ్వబడును, మూడు సంవత్సరాలు వరకు ఎకరానికి 42 వేల చొప్పున రైతుల ఖాతాలో జమ చేయబడును, రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి జే కిషోర్, ఏడిఏ లాల్చంద్, ఎంఈఓ అన్నపూర్ణ, హెచ్ ఓ స్రవంతి, ఏఈఓ రెహానా, జైన్ ఇరిగేషన్ మేనేజర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# వధువరులను ఆశీర్వదించిన నేతలు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండల రైతు బంధు మాజీ కన్వీనర్ గుగులోత్ శ్రీను కుమారుడు గుగులోత్ వినోద్ వివాహం బుధవారం జరిగింది. ఈ వేడుకకు కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల



నాగేశ్వరరావు, ఎండీ.యాకూబ్ అలీ, తోగరు శ్రీను, మల్లేష్‌లు హాజరై నూతన వధువరులు వినోద్‌ప్రియాంక లను ఆశీర్వదించారు. చిన్నారిని ఆశీర్వదించిన సీపీఐ(ఎం) నాయకులు మాణిక్యారంలో బుధవారం జరిగిన పోతర్ల మోహన్‌రావుభవాని దంపతుల కుమార్తె శ్రీలత ఓనీల వేడుకకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, ఐద్వా నేత కొండబోయిన ఉమావతి లుహాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

# స్వర్గీయ రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**చింతకాని, మే21(మహా):** చింతకాని మండల పరిధిలోని గాంధీనగర్ కాలనీలో భారతదేశ మాజీ ప్రధాని, వారి దూరదృష్టితో ఆధునికత భారత నిర్మాణానికి బాటలు వేసిన మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి



సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఒర్సు వీరభద్రం, గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్,బూరుగడ్డ నాగయ్య, తురక రాంబాబు,ఎస్.కె మదర్ సాహెబ్ ఎస్ కె కాసీంసాహెబ్,పెనుగొండ ప్రసాద్, దోమకొండ శ్రీను సింగారపు,రమణ,అన్నం రవి,నారపోగు నాగేంద్రబాబు, మాతంగి రాజు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఖాళీ పర్మిట్‌లతో కలప రవాణా

అధికారుల అండదండలతో నిర్వాకం... | నెలల తరబడి సాగుతున్న అక్రమ వ్యాపారం | బట్టబయలు చేసిన యువత

**దమ్మపేట ,మే 21 మహా:** ఏళ్ళతరబడి అక్రమంగా తరలుతున్న కలప రవాణా నిర్వాకంలో అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని స్థానిక మందలపల్లి కి చెందిన అజీమ్ అండ్ టీమ్ సభ్యులు బుధవారం నిరూపించారు. దమ్మపేట వైపు నుండి మందలపల్లి మీదుగా జంగారెడ్డిగూడెం కోతమిషన్ కు తరలి పోతున్న రెండు జీడిమామిడి కలప ట్రాక్టర్లను నిలిపివేశారు. వారి నుండి పర్మిట్ పత్రాలను చూపించమని అడిగిన క్రమంలో ఖాళీ పర్మిట్ పేపర్లపై ఏకంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ చేసిన సంతకాల పేపర్లు దర్శనమిచ్చాయి. దీంతో ఖంగుతిన్న యువత మీడియా ను ఆశ్రయించింది. ఖాళీ పర్మిట్ లపై ఏరోజు తేదీని ఆరోజు నమోదు చేసుకుంటూ , చెక్ పోస్టుల వద్ద ఆమ్యామ్యాలు చెల్లించుకుంటూ భారీ స్థాయిలో తెలంగాణ ప్రాంతం నుండి ఆంధ్రా ప్రాంతానికి అక్రమంగా కలప రవాణా చేస్తున్న సంగతి బహిర్గతం అయ్యింది. పర్మిట్ పేపర్స్ అంటేనే దానిలో పూర్తి స్థాయి సమగ్ర సమాచారం పొందుపరచాల్సి ఉంటుంది. ఎక్కడి నుండి ఎక్కడకు కలప రవాణా జరుగుతుంది..? ఏ రైతు తోట నుండి ,ఏ పట్టా బుక్ నంబర్ తో...,ఎంత విస్తీర్ణంలో తోటను తొలగించి రవాణా చేస్తున్నారు..? ఏ పంచాయతీ పరిధిలో కి వస్తుంది..? కార్యదర్శి ఆమోదం ఇచ్చారా..? లేదా..? ఏ ఫారెస్ట్ బీట్ కు చెందినది..? బీట్ ఆఫీసర్ ఆమోదం తెలిపిన తర్వాతే డిఆర్ఓ ఆమోదం తెలపాల్సిన పరిస్థితి ఉంటుంది. ఆపై చెక్ పోస్ట్ వద్ద ట్రాన్స్ఫర్ కు రూట్ క్లియరెన్స్ ముద్ర వేయాల్సి ఉంటుంది. ఇంత



తతంగంలో కేవలం ఖాళీ పర్మిట్ లతో ఏకంగా ట్రాక్టర్ లతో కలపను తరలిస్తున్నారంటే వారికి అధికారులు ఏ స్థాయిలో సహకరిస్తున్నారనే విషయాన్ని అర్ధం చేసుకోవచ్చు. అంతేగాక ఏ స్థాయిలో నజరానా లు ముడుతున్నాయనే అంశం కూడా పరిశీలన చేయాలి.

## తోటలలోని వృక్షాలు నరకడం నేరమా? సహేతుకమా?

వృక్షో రక్షతి రక్షితః అంటారు పెద్దలు. వృక్షాలను మనం రక్షిస్తే అవే మనలను రక్షిస్తాయనేది దీని సారాంశం. మన నుండి అవి కార్బండైయాక్సైడ్ తీసుకొని మరలా అవి మనకు స్వచ్ఛమైన ఆక్సీజన్ ను అందిస్తేనే సర్వ జీవులు జీవిస్తాయనే విషయాన్ని అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా తీసుకుంటున్నారనేది ప్రశ్నార్ధకంగా మిగిలింది. వృక్షాలను తొలగించ వద్దని అటవీ చట్టాలు చెబుతుంటే కాపాడాల్సిన అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారంటూ స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

## కూసుమంచి సీఐని అభినందించిన డీజీపీ

### డెత్ కేస్ చేదించిన విషయంలో ప్రశంసించిన డీజీపీ



**కూసుమంచి-మహా:** కూసు మంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ ను తెలంగాణ డీజీపీ జీ. జితేందర్ అభినందించారు. ఈ మేరకు బుధవారం డీజీపీ కార్యాలయంలో ప్రశంసా పత్రాన్ని అందించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో గత ఏడాది డిసెంబర్ నెలలో వృద్ధ దంపతులను కొందరు హత్య చేశారు. ఈ కేసు విషయంలో అత్యంత వేగంగా నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసే విషయంలో, కేసును చేదించడంలో కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. సంజీవ్, నేలకొండపల్లి కానిస్టేబుల్ యం.నాగరాజు కీలకపాత్ర పోషించారు. ఈ విషయాన్ని ఖమ్మం జిల్లా పోలీస్ కమీషనర్ సునిల్ దత్ రాష్ట్ర డీజీపీ జితేందర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఐ, కానిస్టేబుల్ ను హైదరాబాదు లోని డీజీపీ కార్యాలయంకు పిలిపించిన డీజీపీ జితేందర్ అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ సంజీవ్ కు, కానిస్టేబుల్ నాగరాజును అభినందించారు. ఆయన చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందించారు. వారి సేవలను కొనియాడారు. కష్టపడిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి గుర్తింపు ఉంటుందని, పోలీస్ శాఖ నుంచి ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను అభినందించారు. కూసుమంచి సీఐ సంజీవ్ ను, కానిస్టేబుల్ నాగరాజు లకు పాలేరు నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలిపారు.

## పలు శుభకార్యాల్లో లింగాల కమల్ రాజు



**మధిర,మహా:** మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు బుధవారం మధిర నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మొదటగా చింతకాని మాజీ ఎంపీపీ పెనుగోటి రత్నాకర్ కుమార్తె వివాహానికి జానకిపురం ఫంక్షన్ హాల్?లో హాజరై, నూతన వధూవరుల జీవితాల్లో ఆనందం నిండి ఉండాలని ఆకాంక్షించారు. తర్వాత ఇనగాలి గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి కుమారుని వివాహానికి హాజరై ఆశీర్వాదాలు తెలిపారు. అనంతరం మధిర పట్టణ మాజీ కౌన్సిలర్ గద్దల రజినీకాంత్, ప్రకాష్ (నాని) కుమారుల పంచకట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను దీవించారు. ఈ కార్యక్రమాల్లో మధిర నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, మండల స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వాతావరణం ఉత్సాహభరితంగా సాగింది.

## పండితాపురంలో రాజీవ్ గాంధీ వర్ధంతి



**కామేపల్లి, మహా:** భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 36వ వర్ధంతి సందర్భంగా కామేపల్లి మండలంలోని పండితాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య, మేకల మల్లికార్జునరావు, మేకల లక్ష్మీనారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఎల్లయ్య, ధరావత్ లాలు, మేకల సాయి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ



**ఖమ్మం సిటీ, మహా:** భారత మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ 36వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి తదితరులు పాల్గొని, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు



## యూనిఫామ్ త్వరగతిన పూర్తి చేయాలి

**టేకులపల్లి - మహా:** పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టిచ్చి పాఠశాల ప్రారంభం, నాటికి విద్యార్థులకు అందజేసే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అదనపు కలెక్టర్ డిఆర్డిఓ, విద్యా చందన అధికారులను ఆదేశించారు. మండలంలో ఆంజనేయపాలెం స్టిచ్చింగ్ సెంటర్స్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల వారీగా ఏర్పాటు చేసిన కొలతల రిజిస్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థి వారిగా కొలతలు సేకరించార లేదా అని సెంటర్ నిర్వాహకులను అడిగి తెలుసుకు న్నారు తరగతి వారీగా రిజిస్టర్లో నమోదు చేసిన విద్యార్థుల కొలతలను పరిశీలించారు.కుట్టిన దుస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి యూనిఫామ్ మీద విద్యార్థి పేరు తప్పనిసరిగా ట్యాగ్ వేసి రాయాలని సూచించారు షర్ట్ క్లాత్ ను వెంటనే విద్యాశాఖ అధికారుల తో సమన్వయం చేసుకుని వారి నుండి క్లాత్ ను సేకరించి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు .

## రైల్వే పార్కింగ్ చార్జీలు తగ్గించాలి!

**ఖమ్మం సిటీ, మహా:** రైల్వే స్టేషన్ లోని పార్కింగ్ ఛార్జీల తగ్గించాలని మరియు అధిక టెండర్ల పేరుతో పార్కింగ్ షెడ్ పాట పాడి పేదలపై పార్కింగ్ చార్జీలు నిలువుదోపిడీ చేస్తున్న" రైల్వే పార్కింగ్ కాంట్రాక్టర్ రవి పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ , పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భారత్ లు అధికారులను డిమాండ్ చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి డి ఎస్ యూ) మరియు ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మేనేజర్ సుభాష్ చంద్రబోస్ గారికి వినతిపత్రం అందజేశారు.



FOLLOW: @ANNTELUGU
22-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కెసిఆర్‌కి నోటీసులు ఇవ్వడం దురదృష్టకరం

## భావోద్వేగ ప్రకటన విడుదల చేసిన ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక 10ఏండ్లు సుపరిపాలన అందించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నరు. మహానేత, గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం తీవ్ర బాధాకరమని ప్రజలు అంటున్నరు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే గొప్ప ఎత్తిపోతల పథకం ఇది ఒక్క మేడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు, మొత్తం 3బ్యారేజీలు,15 రిజర్వాయర్లు,9 సబ్ స్టేషన్లు,21పంప్ హౌస్ లు,203కిలోమీటర్ల టన్నెలింగ్ కెనాల్స్,1531కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్,530మీటర్ల ఎత్తుకు నీళ్లను ఎత్తిపోసే సిస్టమ్,240టీఎంసీల నీళ్ల వినియోగం. మేడిగడ్డ మొత్తం 85పియర్స్ లో కేవలం మూడంటే మూడు కుంగిపోయినంత మాత్రాన ప్రాజెక్టు పూర్తిగా విఫలమైనట్టు కాదు రాజకీయ దురుద్దేశంతో,కక్ష సాధింపు ధోరణితోనే నోటీసులు ఇవ్వడం జరిగింది. తెలంగాణలోని బీడు భూములకు నీళ్లిచ్చి సస్యశ్యామలం చేయాలనే దృఢ సంకల్పంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు. చార్మినార్ వద్ద చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం నుంచి దేశం దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారు. ఇది కాంగ్రెస్ "డైవర్షన్ పాలిటిక్స్"లో భాగమే తప్ప మరొకటి కాదు అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు పన్నినా,అబద్ధాలు ఆడినా, దుష్ప్రచారం చేసినా యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారుకాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది,చేస్తున్నది ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక, వైఫల్యాలను కప్పిపుచ్చుకు నేందుకే ఈ నోటీసులు ఇచ్చారు ఈవిధంగా ఎన్ని నోటీసులు ఇచ్చినా,కేసులు బనాయించినా, వేధింపులకు దిగినా,కుట్రలు చేసినా బీఆర్ ఎస్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూనే ఉంటుంది

## పినపాక ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన పంచాయతీ భవన్ ప్రారంభం



**అశ్వాపురం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలానికి చెందిన కళ్యాణపురం గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన భవనంలోని గదులను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మమేకమై మాట్లాడిన ఎమ్మెల్యే పలు సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మే 21 (మహా):** సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతుల పథకం కెనాల్ భూ సేకరణ పై ఇరిగేషన్ మరియు సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సర్వేయర్లు సమన్వయంతో భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేయర్లకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్ లు అందజేస్తామన్నారు. భూ సర్వే లో ఆధునిక పద్ధతులను అవలంబించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలన్నారు. భూ సర్వే లో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**ఖమ్మం,మహా:** ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, 57వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ రఫిదా బేగం ముస్తఫా, అధికారులతో కలిసి రమణగుట్ట, వికలాంగుల కాలనీ, జగ్జీవన్ రాం కాలనీలోని పలు ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. కలెక్టర్ కాలినడకన నడిచి ఆ ప్రాంతాలలో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ స్తంబాలు, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో బురదకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.



## పరిహారం చెల్లించకుంటే జేకేఓసీని అడ్డుకుంటాం



**ఇల్లెందు , మహా:** జే కే ఓసీ విస్తరణ ప్రాజెక్టు లో వ్యవసాయ భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని, ఓసీ తీసే ప్రాంతం మినహ మిగిలిన సింగరేణి క్వార్టర్స్ సొంత ఇండ్ల భూమిని రెవెన్యూ కు అప్పగించాలనీ, ఓసీ ప్రభావిత ప్రాంతాల్లోత్రాగునీరు, పారిశుధ్యం, రోడ్లు డ్రైనేజీ,ఇందిరమ్మ ఇళ్లు సింగరేణి సంస్థ ద్వారానే చేపట్టాలనీ ఓసీ ప్రభావిత ప్రాంతాల యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించా లని కోరుతూ జే కే ఓసీ ప్రభావిత ప్రాంత అఖిలపక్ష నేతలు బుధవారం సింగరేణి జీ ఎం కృష్ణయ్య కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ అబ్దుల్ నబి, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, వెన్నంపల్లి శ్రీనివాస్ సీపీఐ, కాంగ్రెస్ ఎట్టి హరికృష్ణ, క్లింట్ రోచ్ టిడీపీ, సదరం మహేష్ బీఆర్ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## 24న జరుగు మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోండి



**జూలూరుపాడు, మే 21 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం ఈనెల 24న వైరాలో జరుగు మెగా జాబ్ మేళా ను విజయవంతం చేయాలని మండల స్థాయి అధికారులతో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జూలూరుపాడు ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెగాజాబ్ మేళ పోస్టర్ ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హైదరాబాద్ కు ఐటి రంగాన్ని తీసుకొచ్చి గొప్ప ఉద్యోగ అవకాశలు కల్పించారాని కొనియాడారు, వైరా నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 24 వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 80 కంపెనీల అధిపతులతో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు ,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపిటిసి మధు, జూలూరుపాడు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎస్సై రవి, పాల్గొన్నారు.

# దేశం కోసం రక్తం దారబోసిన మహనీయుడు రాజీవ్ గాంధీ



**ఇల్లెందు, మహా:** ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల దండ వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ దేశం కోసం రక్తం దారబోసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కంప్యూటర్లని భారతదేశానికి పరిచయం చేసి ఎంతోమంది యువకుల జీవితాల్లో వెలుగు నింపినటు వంటి మహా నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు దానియల్ పులి సైదులు, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్ ఇతరులు పాల్గొన్నారు.

# అల్లదుర్గం రాములుకు విప్లవ జోహార్లు



**ఇల్లెందు, మహా:** సిపిఎం పార్టీ ఇల్లందు మాజీ పట్టణ కార్యదర్శి, కార్మిక ఉద్యమ నేత పార్టీ ఉద్యమ విస్తరణకు ఎనలేని కృషి చేసిన అల్లదుర్గం రాములు ద్వితీయ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నివాళ్లు అర్పించారు.రాములు చిత్ర పటానికి సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, సీనియర్ నాయకులు రాజమౌళి పూల మాల వేసి విప్లవ జోహార్లు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు మాట్లాడుతూ అల్లదుర్గం రాములు సింగరేణి ఉద్యోగిగా అటు కార్మిక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహిస్తూ పార్టీని నిర్మించడం లోను కృషి చేసారని, పార్టీ, ప్రజా సంఘాల పిలుపులను జయప్రదం చేయడం కోసం రాములుతో పాటు తన సతీమణి కూడా అనేక కీలక భాధ్యతలు వహించ్చారని అన్నారు. వారి ఆశయ సాధనకు పార్టీ సభ్యులు అందరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు,మాదారపు వెంకటేశ్వర్లు,పద్మ, రాజమౌళి, మహమూద్, సర్యనారాయణ, లక్ష్మణ్, సురేష్‌లు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్‌కి సన్మానం

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండల పిఎసిఎస్ చైర్మన్ సిబ్బంది నూతన తహసిల్దార్ పి ముత్తయ్య కి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, లక్కినేని శ్యామ్, పిఎసిఎస్ సెక్రటరీ పొన్నోజు ప్రేమ చారి, కందుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## ఎస్ఐ రాజేందర్



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తుల్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు టేకులపల్లి ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాలు ప్రకారం ఒక ఆవు, నాలుగు కోడె దూడలు, 2 పేయ దూడలు లను బొలెరో ట్రాలీ నెంబర్ TS 28 T 8828 లో పండితాపురం సంతకి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను లను ఉదయం ఈర్యా తండా వద్దా పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది.

# శాంతియుత ఖమ్మం కోసం సంయమనం పాటిద్దాం

- బిజెపి శ్రేణులకు పొంగులేటి సూచన
- జాతీయవాదులపై దాడి బాధాకరం
- నిందులపై తగు చర్యలు తీసుకోవాలి
- పోలీసు శాఖకు సుధాకర్‌రెడ్డి విన్నపం
- తిరంగ్ యాత్ర విజయవంతం పట్ల హర్షం
- జిల్లా ప్రజలకు అభినందనలు, ధన్యవాదాలు



**ఖమ్మం, మహా:** ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు కులమతాలకతీతంగా సంబరాలు జరుపుకుంటుంటే ఖమ్మంలో అందుకు వ్యతిరేకంగా జాతీయవాదులపై దాడులు జరగడం బాధాకరమని, శాంతియుత ఖమ్మం కోసం జాతీయవాదులు, భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంయమనం పాటించాలని ఆ పార్టీ జాతీయ నాయకులు, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి సూచించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో తిరంగ్ ర్యాలీ విజయవంతం కావడంతో పాటు, జాతీయవాదులకు అన్యమతస్తుల దాడిని గురించి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వివరించేందుకు జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో జిల్లాకు చెందిన రాష్ట్ర నాయకులు బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తిరంగ ర్యాలీ జరిగిన తీరు తెన్నులతో పాటు, జరిగిన గొడవకు గల కారణాల గురించి సుధాకర్‌రెడ్డి జిల్లా పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగ యాత్రకు అన్ని ప్రాంతాల్లో కులమతాలకతీతంగా ప్రజలు నీరజనాలు పడుతున్నారని, అదేమాదిరిగా ఖమ్మంలోనూ జరిగిందని, కానీ ర్యాలీ ముగింపు దశకు చేరిన తర్వాత ఇద్దరు అన్యమతస్తుల మూలంగా గందరగోళం జరిగిందని కోటేశ్వరరావు వివరించారు. అనంతరం ఇరువురు మూలాన వందలాది మంది గుమ్మిగూడి బిజెపి లీగల్ అడ్వయిజర్‌పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి, కారకులైనవారిపై తగు చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అందుకు స్పందించిన సుధాకర్‌రెడ్డి ఇప్పటికే ఈ విషయాన్ని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారు విచారణ జరుపుతున్నారని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీసుశాఖకు సహకరించాలని, తద్వారా శాంతియుత ఖమ్మంని పునరావృత్తం చేసేందుకు కృషి చేయాలని బిజెపి శ్రేణులకు సుధాకర్‌రెడ్డి సూచించారు. జిల్లాలో సుమారు 3000 మంది తిరంగ యాత్రలో పాల్గొన్నారని, ముఖ్యంగా మాజీ జవాన్లు యాత్రను బలోపేతం చేయడంతో పాటు, దేశ సమగ్రతను, జాతి ఐక్యతను చాటిచెప్పేలా కృషి చేశారని అన్నారు. యాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలపడంతో పాటు, విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. దాడి ఘటన విషయంలో పోలీసులు త్వరితగతిన విచారణ పూర్తి చేసి నింధితులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవి.రమేష్, నున్నా రవి కుమార్, సుబ్బారావు, సంబూరి రామలింగేశ్వరరావు, రుద్ర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార మదంతో బెదిరింపులు



**చింతకాని, మహా:** చింతకాని మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ కార్యకర్తల ధోరణిని తీవ్రంగా ఆక్షేపించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య మాట్లాడుతూ, "అధికార మదంతో ఊగిపోతున్న కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే చర్య" అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దర్శి బాలకృష్ణను, కాంగ్రెస్ యూత్ నాయకుడు కంచుమర్తి రామకృష్ణ (ఆర్.కె) ఫోన్ చేసి బూతులు తిడుతూ, "మీ పార్టీకి మద్దతుగా సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే చంపుతా" అని తీవ్రంగా బెదిరించాడని ఆరోపించారు. మద్యం మత్తులో అధికార మదంతో మాట్లాడిన ఆర్.కె తీరును పెంట్యాల పుల్లయ్య తీవ్రంగా ఖండించారు. "ఇలాంటి బెదిరింపులు ప్రజాస్వామ్యానికి పాలు చల్లేలా చేస్తున్నాయి. అధికార పార్టీ గుండాల నుండి ప్రజలను రక్షించాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. ఇక రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదని, పగలు చేస్తే రాత్రి ఉంది, ప్రతి చర్యకు ప్రతిఫలం తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై ఇలాంటి ధూషణలు, బెదిరింపులు జరిగినపుడు మౌనంగా కూర్చోవడం తమకు సాధ్యపడదన్నారు. "మా కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కించపరచే ప్రయత్నాలు జరిగితే తగిన విధంగా స్పందించాల్సి వస్తుంది" అని పుల్లయ్య పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల బీఆర్ఎస్ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మంకేన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
22-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునఃర్నిమాణానికి కృషి చేయాలి

## నియోజకవర్గ సంస్థాగత సమావేశంలో డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య



**దమ్మపేట ,మే 21 మహా :** కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతం అయ్యేందుకు ,సంస్థాగత పునర్నిర్మాణం కొరకు కార్యకర్తలు నడుం బిగించి పట్టుదలతో ముందుకు సాగి పోవాలని భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య కార్యకర్తలకు సూచించారు. బుధవారం మండలంలోని పట్వారిగూడెం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో జరిగిన అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి 31వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షత న జరిగిన సమావేశంలో టిపిసిసి చేత నియామకం ఐన జిల్లా అబ్జర్వర్ లు ,టిపిసిసి ఉపాధ్యక్షులు శ్రావణ కుమార్ రెడ్డి ,టిపిసిసి జనరల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రావణ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలో ,గ్రామాల్లో కి విస్తరింప జేయడంలో పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు. అందుకు కారణాలు ఏమైనప్పటికీ ప్రస్తుతం అధికారం చేపట్టి కేవలం 15నెలలు మాత్రమే అయ్యిందని ,ఇంకా నాలుగేండ్ల కాలం వరకు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది అన్నారు. ఇంతలోనే ఏమి చేయలేదంటూ ప్రతిపక్షాలు చేసే విమర్శలు త్రిప్పికొట్టి ,కాంగ్రెస్ పాలకులు చేసే అభివృద్ధి పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్ళాలనే ఆలోచనతోనే సంస్థాగత పునర్నిర్మాణం కార్యక్రమం చేపట్టి నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ డిల్లీ లోని మీనాక్షి నటరాజన్ ,టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆదేశానుసారం ప్రతి మండలానికి , బ్లాక్ లకు నూతన కమిటీ లను నియమించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 2017 కంటే ముందుగా పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారిని మండల పార్టీ అధ్యక్షులు గా నియమించాలని ఉన్న గైడ్ లైన్స్ కు లోబడి నియామకాలు జరుగుతాయని డిసిసిఅధ్యక్షులు పొదెం వీరయ్య అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడొద్దని హామీ ఇచ్చారు.ప్రధాన పదవికి ఆనాటి కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నప్పటికీ అనుబంధ సంఘాలు ,కమిటి సభ్యులు గా తదితర నియామకాలకు అందరూ అర్హతలు కలిగే ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు పార్టీ కోసం శ్రమించి న ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తుంచుకుంటుందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు పార్టీ అండగా నిలబడుతుందని ,ఐక్యంగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు.

### సంస్థాగత ఎన్నికల్లో సత్తా చాటాలి: ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

రాబోయే సంస్థాగత ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. చంద్రుగుండ ,అన్నపురెడ్డిపల్లి ,ములకలపల్లి ,దమ్మపేట ,అశ్వారావుపేట ,అన్ని మండలాలనుండి వచ్చిన మాజీ మండల అధ్యక్షులకు ,కార్యకర్తలకు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం కష్టపడి పనిచేసిన వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. ఇప్పటి వరకు తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ని వివరించారు. అధేవిధంగా నూతనంగా మండల అధ్యక్షులుగా ,బ్లాక్ అధ్యక్షులు గా ఉన్న ఆశావహులు తమ ధరఖాస్తులను అబ్జర్వర్ లకు అందించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు పార్టీ కోసం శ్రమించి న తమ ఫ్రోగ్రెస్ నివేధిక ఆధారంగా అధ్యక్షుల పదవులను నిర్ణయించ బడతాయని తెలిపారు. పలువురు ఆశావహులు తమ అర్జీలను అందించారు.అంతేగాక ఈ కార్యక్రమం గురించి కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. మండలానికి ఒకరు చొప్పున తమ అభిప్రాయాలను ,పార్టి పురోభివృద్ధి ని సూచించారు.



### పాత తరం వారికి అవకాశం ఇవ్వడం అభినందనీయం

2017కంటే ముందుగా కాంగ్రెస్ సభ్యత్వం ఉండి ,పార్టీ కోసం పనిచేసిన వారే అధ్యక్ష పోటీకి అర్హులని గైడ్ లైన్స్ ఇవ్వడం సంతోషం. దీంతో పాత కాంగ్రెస్ కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చారు.

తుమ్మలపల్లి సురేష్ ,చంద్రుగుండ



### కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా నష్టపోయారు



2014 నుండి అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ దే...ఐనప్పటికీ నాటి నుండి కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా నష్టపోయారు. కష్టపడి గెలిపించుకున్న ఎమ్మెల్యేలు పార్టీ పిరాయింపులకు పాల్పడ్డారు. కాంగ్రెస్ ఓట్లతో అసెంబ్లీకి వెళ్ళిన ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీలు మారడంతో కార్యకర్తలు నష్టపోయారు. ఈ సారైన సమర్ధవంతంగా పనిచేసే వారికే అధ్యక్షత స్థానం ఇవ్వండి.

చల్లా పుల్లయ్య ,అన్నపురెడ్డిపల్లి

### కార్యకర్తలకు గుర్తింపు కరువైంది

వాస్తవం గా పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడంలో పార్టీ వెనుకబడింది. కష్టపడ్డవారిని గుర్తిస్తే పార్టికి గ్రామ స్థాయి లో మంచి పూర్వ వైభవం వస్తుంది. అప్పుల ఊబిలో ఈ రాష్ట్రం కాంగ్రెస్ చేతికి వచ్చింది.దానిని ధాఢీలోకి తీసుకు రావడం కష్టమైన పని.అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి.

చేకుర్తి రామాచారి ,ములకలపల్లి



### 2018 నుండి కాంగ్రెస్ కోసం పనిచేసిన వారికి కూడా అవకాశం ఇస్తే భాగుండేది.



అధ్యక్షులు గా మండలంలో పని చేయాడానికి పాత ,క్రొత్త భేధాలు లేకుండా కష్టపడేవారికోసం అవకాశాలు ఇస్తే బాగుండేది. దీని వలన క్రొత్తగా పార్టీ లోకి వచ్చిన వారిని అవమానించినట్లవుతుందనేది నా ఉద్దేశ్యం. కష్టపడే మనస్తత్వం ఉన్న ఎవరికైనా అధ్యక్షత కట్టబెడితే బాగుంటుంది.

దొడ్డా భాస్కర్ ,దమ్మపేట

### చవితి ప్రేమలు మంచిది కాదు

కాంగ్రెస్ పార్టీలో కి ఈ జిల్లా లో ఇద్దరు మంత్రులు క్రొత్తగా చేరారు. అప్పటి వరకు వారి వారి అనుచరులతో వర్గాల ను ప్రోత్సహించినా , అందరూ ఒకే పార్టీ క్రింద పనిచేస్తున్నాం కాబట్టి , ఒక వర్గం పై మరొక వర్గం చవతి ప్రేమ చూపకుండా అందరిని సమానంగా చూసుకు పోతే సంస్థాగతం గా పార్టీ బలోపేతమవుతుంది.

మొగళ్ళపు చెన్నకేశవరావు ,అశ్వారావుపేట



# ఖరీఫ్‌కు అన్నదాత కుస్తీ!



ఖమ్మం - మహా: వానల నడకను కాస్త ముందే తెలుసుకున్న ఖమ్మం రైతన్న జూన్‌కు ముందే పొలాలపైకి అడుగుపెడుతున్నాడు. ఆకాశం మబ్బుకూడినదీ కాదు, కానీ రైతు మనసులో పచ్చటి ఆశల మబ్బులు నిండిపోతున్నాయి. సాధారణంగా జూన్ మొదటి వారంలో కేరళ తీరాన్ని తాకే నైరుతి రుతుపవనాలు ఈసారి మే చివరికి తాకనున్నట్టు వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతుల హడావుడి మొదలైంది. విత్తనాల కోసం గ్రామ కేంద్రాల్లో విత్తన దుకాణాల ఎదుట బారులు కడుతున్న రైతులు, అనుమానాస్పద విత్తనాలను నిరోధించేందుకు రంగంలోకి దిగిన వ్యవసాయ శాఖ అధికారులు, సాగు ప్రాంతాలను లక్ష్యంగా వేసుకున్న ప్రభుత్వ యంత్రాంగం... ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌కు ఒక ముందస్తు వేడి ప్రారంభమైంది. పత్తి, మిరప సాగుకు మొగ్గు చూపుతున్న రైతులను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విత్తనాల సరఫరా కోసం అధికారులు చర్యలు ప్రారంభించారు. నకిలీ విత్తనాల నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్‌లు, టాస్క్‌ఫోర్స్‌ల బలపరిచే దిశగా కదులుతున్న వ్యవసాయశాఖ ఈసారి వ్యవసాయ రంగానికి నిజంగా కొత్త ఊపును నింపే సూచనలు కనిపిస్తున్నాయి. వానలు ముందే వస్తాయన్న ఆశతో రైతన్న ముందుగానే మేల్కొన్నాడు. మే మూడవ వారం ముగిసే లోపే నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నట్టు ఐఎండీ ప్రకటించడంతో తెలంగాణ రైతుల వ్యవసాయ ఉద్యమానికి ఊపొచ్చింది. వర్షాలు ముందే మొదలవుతాయన్న వార్తతో ఖరీఫ్ సాగుకు సంబంధించి రైతులు పొలాల్లో పనులు మొదలుపెట్టారు. ట్రాక్టర్లు మోతమోగుతున్నాయి, గడ్డిపరువులు పక్కన పెట్టబడ్డాయి. కొన్ని చోట్ల బోర్లు త్రాస్తున్నారు, మరికొన్ని ప్రాంతాల్లో మట్టిని నలిపే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. విత్తనాల కోసం షాపుల వద్ద ఉదయం నుంచే బారులు కడుతున్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో రైతులు విత్తనాల కోసం ప్రైవేట్ షాపులకు పొద్దునే చేరుకుంటున్నారు. కానీ ఇందులో అసలు ముప్పు ఉంది – నకిలీ విత్తనాల మాఫియా! గతంలో పలుమార్లు పత్తి, మిరప రైతులు నకిలీ విత్తనాల బారిన పడి నష్టపోయారు. ఈసారి అలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్న లక్ష్యంతో వ్యవసాయ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. విత్తనాల సరఫరాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నకిలీ విత్తనాల విక్రయాలపై గట్టి చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించిన తరువాత జిల్లా వ్యవసాయ అధికారులు టాస్క్‌ఫోర్స్‌లు ఏర్పాటు చేశారు. లైసెన్సు లేని షాపులు, సుమారు గడువు ముగిసిన స్టాక్‌లపై సీజ్‌లు మొదలయ్యాయి. అనుమానాస్పద నెంబర్లతో ఉన్న సీడ్స్ సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపిస్తున్నారు. అలాగే, విత్తన కంపెనీలకు ముందుగా హెచ్చరికలు జారీ చేశారు – నాణ్యతలో లోపం ఉంటే లైసెన్సులు రద్దు చేస్తామని అధికారుల హెచ్చరిక స్పష్టంగా ఉంది. ఈసారి ఖరీఫ్‌లో పత్తి, మిరప సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. గతేడాది ధరలు ఆకర్షణీయంగా ఉండడంతో ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో వేలాది ఎకరాల్లో మిరప సాగు చేసిన రైతులు లాభాలే పద్దారు. పత్తి మార్కెట్ లోనూ స్థిరంగా ధరలు పలకడంతో అదే ధోరణిలో సాగుకు సిద్ధమవుతున్నారు. దీనివల్ల విత్తనాల కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున అధికారులు నిర్దేశిత రికార్డు ప్రకారం మాత్రమే కొనుగోళ్లు చేయాలని సూచించారు. రైతులపై ప్రభుత్వ దృష్టి – విత్తన కొరత లేకుండా చర్యలు. నకిలీ విత్తనాల ముఠాలను నియంత్రించడమే కాకుండా, నాణ్యమైన విత్తనాలను అతి తక్కువ ధరకు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటోంది. వ్యాపారులు మార్కెట్‌లో తలకిందుల ధరలు లాగకుండా ఉండేందుకు పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ కలిసి పని చేస్తున్నాయి.

## మద్యం మత్తులో భార్యపై భర్త దాడి

నేలకొండపల్లి, మే 21 మహా: మద్యం మత్తు లో భార్య పై భర్త దాడి చేయటంతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా.. నేలకొండపల్లి మండల కేంద్రం లోని శివారు లో నివాసం ఉంటున్న వలస చత్తీష్ గడ్ (రాయఘడ్) కు చెందిన కూలీలు పవర్ మెక్ కంపెనీలో పని చేసేందుకు వచ్చిన 20 మంది కూలీలకు శివారులో షెడ్ లు ఏర్పాటు చేశారు. వారిలో రాయఘడ్ కు చెందిన కుమార్ సిద్దార్‌బీ ఆయన భార్య లక్ష్మీ సిద్దార్ అనే దంపతులు ఈ నెల 18 వ తేదిన( ఆదివారం) భర్త కుమార్ సిద్దార్ భార్య అన్నం వండలేదని మద్యం మత్తులో భార్యతో ఘర్షణ పడి బలంగా కొట్టటంతో కింద పడి.. తీవ్ర గాయమైంది. దీంతో సహచర కూలీలు అదే రోజు స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించి...మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. చికిత్స అనంతరం వారు ఉండే షెడ్ వద్దకు తీసుకొచ్చారు. కంపెనీ సూపర్వైజర్ వారికి అన్నం ను అందించేందుకు షెడ్ వద్దకు రాగా...ఎంత పిలిచిన పలకలేదు.. దీంతో అనుమానం వచ్చి..మిగతా వారిని పిలిచి చూడటంతో ఆమె స్పృహ తప్పి ఉంది...వెంటనే స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తీసుకురాగా.. అప్పటికే మృతి చెంది ఉందని వైద్యులు నిర్ధారించారు. కంపెనీ ప్రతినిధులు స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేయగా...భర్త ను అదుపు లోకి తీసుకుని విచారించగా... మద్యం మత్తులో నెట్టటం వలన కింద పడి గాయమైందని.. చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన తరువాత చనిపోయిందని భర్త అంగీకరించాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు పేర్కొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరవలేనివి



నేలకొండపల్లి, మే 21 మహా: భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు మరవలేనివి అని పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు...మండల కేంద్రంలో రాజీవ్గాంధీ వర్ధంతి ని గాంధీ పథం మండల కన్వీనర్ రెడ్డిమళ్ల బాబురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. ఐటీ రంగం ను ప్రపంచం కు తెలియచేసిన ఘనత ఆయన కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగవీటి నాగేశ్వరరావు. రాయపూడి నవీన్, వెంకన్న. జెర్రిపోతుల సత్యనారాయణ, ఉపేంద్రరావు, కుక్కల హనుమంతరావు, మైశా శంకర్, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ సెంటర్‌లలో ఇష్టానుసారంగా చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు



టేకులపల్లి మండలంలో మీ సేవ సెంటర్లలో మండల వ్యాప్తంగా చార్జీలు ఇష్టానుసారంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టేకులపల్లి నూతన తాసిల్దార్ పీ ముత్తయ్య అన్నారు మీ సేవలు రసీదు ప్రకారం డబ్బులు తీసుకుని సమయపాలన పాటించి ఓనర్ ఉండి ఆపరేటర్లను పెట్టుకోవచ్చు కావున విధివిధానాలు పాటించకుంటే మీ ఆర్గనైజేషన్ తొలగించబడుతుందని హెచ్చరించారు.

### ఘనంగా ఉచిత వేసవి శిక్షణ శిబిరం

## ముగింపు ఉత్సవాలు

ఇల్లెందు , మహా: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని 21 హై స్కూల్ నందు 15 రోజులపాటు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతిరోజు నృత్యాలు ఆటలు యోగ కంప్యూటర్ శిక్షణ మొదలగు అంశాలు 15 రోజులపాటు ప్రతిరోజు పిల్లలకు నేర్పించడం, అల్పాహారం అందించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సంతోష్ కుమార్ తెలిపారు

## డీలర్లు విత్తనాల కొరత చూపిస్తే చర్యలు

కూసుమంచి, మే 21, మహా: రైతులకు సరిపడా విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచుతుందని, ఎవరైనా డీలర్లు, దుకాణదారులు విత్తనాలను కృత్రిమ కొరత సృష్టిస్తే అట్టి వ్యాపారిపై, డీలర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య హెచ్చరించారు. బుధవారం కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో పాలేరు నియోజకవర్గంలోని 4 మండలాల విత్తన ఎరువులు, పురుగుమందుల డీలర్లకు వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ విధిగా లైసెన్స్ డిస్ప్లే చేయాలని, స్టాక్ బోర్డు, ప్రైస్ లిస్టును పొందుపరచాలని, లైసెన్సులు ఎప్పటికప్పుడు ఓ ఫామ్ లో బీసీలను పొందుపరచుకోవాలని సూచించారు.

## వనమహోత్సవ సిద్ధం

ఖమ్మం, మహా: పర్యావరణ పరిరక్షణకు ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్‌లో ఓ వినూత్న కార్యక్రమానికి నాంది పలికింది. జూన్ 5వ తేదీన నిర్వహించనున్న పర్యావరణ దినోత్సవం సందర్భంగా, వనమహోత్సవం కార్యక్రమానికి భాగంగా స్థానికంగా ఉన్న ఊర చెరువు, డంపింగ్ యార్డ్, ఫ్రీడమ్ పార్క్ వంటి ప్రదేశాల్లో మొక్కల నాటనకు రంగం సిద్ధమైంది.

## అకడమిక్ సక్సెస్‌మీట్‌లో అంకంపాలెం ఆణిముత్యాలు

దమ్మపేట ,మే 21 మహా : పదవతరగతి పరీక్షల్లో 2024-25విద్యాసంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయి లో ప్రథమ స్థానం ,ద్వితీయ స్థానం సాధించిన ఆశ్రమ పాఠశాల ,అంకంపాలెం విద్యార్థినిలకు అరుదైన పురస్కారం దక్కింది. ఈ మేరకు హైదరాబాద్ లోని ఆదివాసి కొమరం భీమ్ భవన్ లో బుధవారం నిర్వహించిన 2024-25అకడమిక్ సక్సెస్ మీట్ లో పలువురు నుండి ప్రశంసలు పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క , చీఫ్ సెక్రటరీ శరత్ కుమార్ చేతులమీదుగా ప్రతిభ కనబరచిన విద్యార్థిని లు 575 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన మాడే మౌనిక , 569 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన ప్రవంతి లకు గోల్డ్ మెడల్ అందించి ,ప్రతిభా పురస్కార పత్రంతో సత్కరించారు. అంతేగాక నాలుగో స్థానం పొందిన విద్యార్థిని ని కూడా శాలువాతో సత్కరించారు. ఇంతటి విజయం సాధించడానికి సహకరించిన ఐటిడిఎ పి.వో. రాహుల్ ,డి.డి.మణెమ్మ , ఏటిడివో చంద్రమోహన్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి, మే 21 మహా: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య అన్నారు. మండలం లోని బైరవునిపల్లి లో మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఆడ పిల్లలు పుట్టిన ఇళ్లకు బుధవారం వెళ్లి చిన్నారులను ఆశీర్వదించారు. పండుగ వాతావారణం మధ్యలో తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. సర్టిఫికెట్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..మహిళలు, ఆడ పిల్లల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. ఆడ పిల్ల పుట్టిన దగ్గర నుంచి వారికి సరైనా అవగాహన కల్పిస్తే... అన్ని రంగాలలో ముందు వరసలో ఉంటారని అన్నారు. ఆడ పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అన్నారు. వారి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం యొక్క ఉద్దేశ్యం ను వివరించారు. ఈ కార్యక్రమంలంలో ఐసీడీఎస్ ఏసీడీపీ రత్నకుమారి, సూపర్వైజర్ పార్వతి, పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు, ఆయా లు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.